సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,31 జనవరి 2024


# ప్రజాసేవకు అంకితమైన నాయకుడు ఎమ్మెల్యే నిమ్మల

**- విప్లవ చిత్రాల నటుడు ఆర్.నారాయణమూర్తి**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**అధికారం ఉన్నా లేకపోయినా నిస్వార్థంగా కష్టపడి ప్రజాసేవకే అంకితమైన నాయకుడు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు దొరకడం పాలకొల్లు ప్రజల అదృష్టం అనిసినీ నటుడు,దర్శకుడు ఆర్ నారాయణ మూర్తి అన్నారు. పాలకొల్లులో ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికల్లో రామానాయుడు విజయం సాధించి, మంత్రి గా సేవలు అందిస్తారని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నారాయణమూర్తిని ఎమ్మెల్యే రామానాయుడు శాలువా కప్పి సత్కరించారు.ప్రజలను చైతన్య పరిచే సినిమాలు తీయడం ఆర్ నారాయణమూర్తి కే సొంతం అని పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఆటుపోట్లు ఎదురైనా కమ్యూనిస్టు భావాలకు అనుగుణంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలే శరణ్యం అనే ఇతివృత్తంతో అనేక సినిమాలు తెరకెక్కించిన ఘనత నారాయణమూర్తికే దక్కుతుందని కొనియాడారు.

# ప.గో.జిల్లా ఎస్.పిగా వేజెండ్ల అజిత



మేజర్‌న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా నూతన ఎస్పిగా వేజెండ్ల అజిత బదిలీపై వస్తున్నారు. ప్రస్తుతం ఎస్పిగా ఉన్న రవి ప్రకాష్‌ను ఏసీబీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అజిత తెలుగు అమ్మాయి. వీరిది గుంటూరు జిల్లా తెనాలి.రూ.5లక్షల వేతనంతో పనిచేస్తున్న సాఫ్ట్వేర్ రంగాన్ని వదిలేసి పట్టుదలతో ఐపీఎస్ సాధించారు.ఈ జిల్లాకు నూతన ఎస్పిగా రావడంతో ఇద్దరు జిల్లా ఉన్నత అధికారులు మహిళలే కావడం విశేషం.

# ఆవు దూడను చంపిన పులి.. భయపడి చెట్టు ఎక్కిన రైతు







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలోని ద్వారకాతిరుమల మండలం లోని పలు గ్రామాలలో ఇటీవల చక్కర్లు కొడుతున్న పులి అడుగుజాడలు కనిపిస్తున్నాయి. ఆ పులి కనిపించిన పశువులపై దాడులు చేస్తూనే ఉంది .దేవినేని వారి గూడెంలో జరిగిన ఘటనలో ఆవుపై పులి పంజా విసిరింది.

పులి అడుగుజాడలు ను పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు పులి తిరుగు ప్రయాణంలో ఉందని తేల్చారు. అయితే మండలంలోని రామసింగవరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున పులి ఆవు దూడను హతమార్చింది. అయితే ఆవు దూడ అరుపులను విన్న రైతు పులి భయముతో చెట్టుపైకి ఎక్కి గ్రామస్తులకు ఫోన్ తో సమాచారం అందించగా గ్రామంలోని రైతులు గుంపులుగా వెళ్లి చూడగా పులి అప్పుడే కే హతమార్చిన ఆవు దూడ విడిభాగాలను పరిశీలించారు. రామసింగవరం అడివిలోకి వెళ్లినట్లుగా గుర్తిస్తున్నారు. గ్రామంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గుంపులు గుంపులుగా పొలాలకు వెళ్లాలని టాంటాం ద్వారా ప్రజలకు తెలియపరిచారు.

# గంజాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**- మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధించాలి**

**జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లా ఎస్పి మేరి ప్రశాంతి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:**గంజాయి నియంత్రణలో నిఘా పెంచడంతోపాటు గంజాయి తీసుకోవడం వల్ల కలిగే అనర్ధాలపై క్షేత్రస్ధాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు.మంగళవారం స్ధానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నార్కో కో-ఆర్డినేషన్ సెంటర్(ఎన్‌సిఓఆర్‌డి) జిల్లాస్ధాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.గంజాయి నియంత్రణ డ్రగ్స్ అక్రమ రవాణా తదితర అంశాలపై సంబంధిత శాఖలు తీసుకున్న చర్యలపై జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గంజాయి రవాణాను అరికట్టేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు.రానున్న ఎన్నికల నేపధ్యంలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పూర్తిస్ధాయి నిఘా పెట్టాలన్నారు. జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి మాట్లాడుతూ గంజాయి రవాణా, సరఫరా,వినియోగం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ఎన్ఫోర్స్మెంట్ విభాగం అధనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఇతర ప్రాంతాల నుంచిజిల్లామీదుగారవాణా జరుగుతున్నదని దానిని అరికట్టేందుకు పూర్తిస్ధాయి దాడులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు.సమావేశంలో జిల్లారెవిన్యూఅధికారి యం.వెంకటేశ్వర్లు, డిఇఓ పి.శ్యామ్ సుందర్, ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ జె.బాలు, ఆర్‌టిసి డిఎం బి.వాణి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసరు ఎస్ కె.వల్లి, సైకాలజిస్టు కె.సిహెచ్ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## 3న సిఎం జగన్ పాల్గొనే సభ విజయవంతం చేయాలి

**వైసీపీతోనే రాష్ట్రాభివృద్ధి-మాజీ డీప్యూటీ సిఎం ఆళ్ల నాని**



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఫిబ్రవరి 3న ఏలూరు శివారు సహారా గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న ఎన్నికల సన్నాహక సభను జయప్రదం చేయాలని మాజీ డీప్యూటీ సిఎం ఆళ్ళ నాని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైసీపీ ఏలూరు జిల్లా కార్యాలయంలో ఆళ్ళ నాని అధ్యక్షతన ఏలూరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నేతలు కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదూలతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా దుష్టశక్తులన్నీ ఏకమై వై.ఎస్ జగన్ పై,వైసీపీ ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని, ప్రజా సంక్షేమమే పరమావదిగా అలుపెరగని పోరాటం చేస్తున్న జగన్ మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఏలూరు శివారు సహారా గ్రౌండ్స్‌లో ఫిబ్రవరి 3న నిర్వహిస్తున్న ఎన్నికల సన్నాహక సభకు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలివెళ్లి జగన్‌కి అండగా ఉన్నామని చాటాలని, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జగన్‌కి అండగా ఉంటామని చాటి చెప్పాలని కోరారు.అనంతరం క్లస్టర్ల వారీగా ప్రజాప్రతినిధులు నాయకులతో సమీక్ష నిర్వహించి వైసిపి సభను విజయవంతం చేసే దిశగా శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.వైసీపీ పార్లమెంటరీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, మేయర్ షేక్ నూర్జహాన్, వైసీపీ ప్రజా ప్రతినిదులు, కార్పొరేషన్ ల చైర్మన్లు, అనుబంద విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జెసిగా నియమితులైన రాజేంద్రన్ కలెక్టర్‌తో భేటీ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** నూజివీడు సబ్ కలెక్టర్‌గా పనిచేసి పదోన్న తిపై నెల్లూరు జాయింట్ కలెక్టర్‌గా నియమించబడిన ఆదర్శ రాజేం ద్రన్ మంగళవారం ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూజివీడు సబ్ కలెక్టర్‌గా సేవలందించి పలువురు మన్ననలు పొందిన ఆదర్శ్ రాజేంద్రన్ సమర్థవంతమైన,మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం





**రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత**

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్రం కష్టాలలో ఉన్న ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర హోం మినిస్టర్ తానేటి వనిత అన్నారు. మండల స్థాయి ఆత్మీయ సమ్మేళన సమావేశం స్థానిక కాపు కళ్యాణ మండపం వద్ద మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తానేటి వనిత విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన కొద్ది నెలలకే ప్రపంచవ్యాప్తంగా కరోనా వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఏ సంక్షేమ పథకాన్ని ఆపకుండా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్‌అని అన్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి చెప్పి వాలంటరీ వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను, తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలన అందించి వాలంటరీల ద్వారా ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఇంటికి చేరవేసి విధముగా పరిపాలన సాగిస్తున్నారని వనత అన్నారు. జగనన్న అందించే సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి మళ్ళీ ప్రజలను మోసగించే ప్రయత్నాలు ప్రతిపక్ష నాయకులు చేస్తున్నారని. ప్రతి ఇంటికి ప్రభుత్వం మంచి చేసిందా లేదా అనే ఆలోచన ప్రజలందరూ ఆలోచించి మన చుట్టుప క్కల ఉన్న ప్రజలకు కూడా తెలియపరిచే విధంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్ర మానికి మండల స్థాయి అన్ని విభాగాల అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేసిన సిఎం జగన్

**- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని అమలు పరిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఉదయం పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థాయిసంఘం వారీగా జిల్లా అధికారులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగింది.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని అమలు పరిచిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ లు,సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సౌకర్యం,తదితర ప్రాధాన్యత పనులను చేపట్టి గ్రామ ప్రజలకు ఎంతో మేలు చేశారని తెలిపారు. గతంలో ఏప్రభుత్వాలు చేపట్టలేని అనేక సంక్షేమ పథకాలు నవరత్నాలు ద్వారా ప్రజలకు నూరుశాతం అందించారని చెప్పారు.త్వరలో సార్వత్రి ఎన్నికలు రాబోతున్న సందర్భంగా స్థాయి సంఘం సమావేశం చివరిసారిగా నిర్వహించుకుంటున్నామని అదే విధంగా ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయినందుకు తమకు ఎంతో తృప్తిరిచిందన్నారు.సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు వారి శాఖల పరంగా చేపట్టిన పనులు ఇంకా పెండింగ్ ఉంటే త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు మంచిచేయాలని తెలిపారు. జిల్లాలో కొన్ని గ్రామాలలో పారిశుధ్య సమస్యలు వస్తున్నాయని వాటిని పరిష్కరించడానికి సంబంధిత అధికారులు చొరవచూపాలని తెలిపారు. జిల్లా పరిషత్ సంఘ సభ్యుల సమావేశానికి జిల్లా అధికారులు తప్పక హాజరవ్వాలని కొంతమంది అధికారులు సమావేశాలకు రాకుండా వారి తరపు ప్రతినిధులను పంపుతున్నారని ఏ కారణంచేతనైనా రాని పక్షంలో ముందుగానే జిల్లా పరిషత్ సిఇఓకి సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశానికి ముందు జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్,గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం సంఘ సభ్యులు,అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్.సుబ్బారావు, జెడ్పి డిప్యూటీ సిఇఓ నిర్మలాజ్యోతి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వివిధ శాఖల అధికారులు,జెడ్పి టిసిలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు మండలం నుండి పలువురు ఎంపిక



**నర్సాపురంరూరల్, మేజర్‌న్యూస్** :ఆడుదాం ఆంధ్రా పోటీలలోమండలంలోని వేములదీవి తూర్పు పురుషుల విభాగంలో క్రికెట్ వాలీబాల్, కబడ్డీ మహిళల విభాగంలో పెదమైనవానీలంక, వాలీబాల్ మహిళా విభాగంలో వై. యస్. పాలెం కో కో పురుషుల విభాగంలో చామకూరిపాలెం సచివాలయములు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయినకు ఎంపిక అయ్యారని ఎంపీడీవో రమణారావు తెలిపారు.విజేతలుగా నిలిచిన సచివాలయములకు చెందిన క్రీడాకారులు భీమవరం నందు జరుగు జిల్లా స్థాయి ఆడుదాం పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈనెల 31 నుండి వచ్చే నెల రెండు వరకు జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు.

## మహాత్మునికి నివాళులర్పించిన వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు గల గాంధీ మహాత్మునికి తర్వాత రోశయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఆలయం లోని గోపురాలు విగ్రహాలు ప్రాంగణ పరిసరాలన్నీ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి వి ఆర్ గుప్తా కోశాధికారి కే రంగారావు జిల్లా వైస్ గవర్నర్ బాలా త్రిపుర సుందరరావు మాజీ ఉపాధ్యక్షులు మరియు డైరెక్టర్లు బద్రి ఉమా సంతోష్ అప్పారావు వెంకటేశ్వరరావు బ్రహ్మాజీ వనితా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు స్వర్ణకాంతి జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి మహిళా సంఘం అధ్యక్షురాలు కే కనకదుర్గ డైరెక్టర్ పద్మలత ఇందిరా భాగ్యలక్ష్మి తనుజా తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీకి మొట్టి కాయ

**- ఫైర్ ఇన్సూరెన్స్ క్లైయిమ్**

**రూ.5కోట్ల 22లక్షల 30వేల 661 చెల్లించాలి**

**- నేషనల్ వినియోగదారుల కమిషన్ ఆదేశం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నేషనల్ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ న్యూ ఢిల్లీ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌కు మొత్తం రూ.5 కోట్ల 22లక్షల 30 వేల 6 వందల 61 మాత్రమే నష్ట పరిహారంగా చెల్లించాలని,సురేష్ ఫార్మా గేమీ ఫార్మాస్యూటికల్స్ దాఖలు చేసిన, వినియోగదారుల కేసులో తీర్పు చెప్పింది.కేసు నం.2204/2017 కేసు నం. 2205/2017 లో 29/01/2024న తీర్పు చెప్పారు. సదరు రెండు కంపెనీలకు చెందిన ప్రొప్రైటరు, పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నివాసి కాట్రెడ్డి సురేష్ కుమార్ ఏలూరుకు చెందిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా హై కోర్టుల సీనియర్ న్యాయవాది గొట్టుముక్కల రోనాల్డ్ రాజు ద్వారా డిల్లీలో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ లో 2017 వ సం.లో ఆ రెండు సంస్థల తరుపున కేసులు దాఖలు చేసారు. సుదీర్ఘ విచారణ జరిపిన జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్,యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ భాద్యతా రహితంగా కుంటి సాకులు చూపిస్తూ, సక్రమ ఫైర్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను అన్యాయంగా తిరస్కరించినందుకు నష్ట పరిహారంగా ఆ రెండు కేసులలో మొత్తం రూ. 5కోట్ల 22 లక్షల 30 వేల 6వందల 61 మాత్రమే చెల్లిచాలని ఆదేశించింది.ఈ తీర్పు కాపీలను ఏలూరులో మంగళవారం కాట్రెడ్డి సురేష్ పత్రికలకు విడుదల చేశారు.కేసు వివరాలలోకి వెళ్తే, చైతన్యపురి, హైదరాబాద్ లో, కాట్రెడ్డి సురేష్ కుమార్, తణుకు నివాసి, సురేష్ ఫార్మా గామీ ఫార్మా అనే రెండు ఔషదాల తయారీ సంస్థలను నడుపుతూ మందుల హోల్ సేల్ డిస్ట్రీబ్యూషన్ కూడా చేస్తున్న నేపథ్యంలో 26/01/2015న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది, మొత్తం స్టాక్ హైదరాబాద్‌లో ని చైతన్యపురిలో రెండు కంపెనీలకు సంబంధించిన ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు అగ్నిప్రమాదంలో దగ్ధమయ్యాయి.

అయితే వినియోగదారుని నష్టపరచాలనే ఉద్దేశ్యంతో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, అగ్ని ప్రమాదము విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాదని, మనుషులు పెట్రోల్ ఉత్పత్తులు వాడి సదరు అగ్ని ప్రమాదాన్ని సృష్టించారని 05/11/2015న రెండు క్లెయిమ్ లను అక్రమంగా తిరస్కరించింది. తిరస్కరణ పైన రెండు సంస్థల యజమాని కాట్రెడ్డి సురేష్ కుమార్, హైకోర్టుల సీనియర్ న్యాయవాది గొట్టుముక్కల రోనాల్డ్ రాజు ద్వారా జాతీయ వినియోగదారుల వివాదాల పరిహారం కమిషన్, న్యూఢిల్లీలో రెండు కేసులు దాఖలు చేసారు.ఇరుపక్షాల వాదనలు సుదీర్ఘంగా పరిశీలించిన జాతీయ వినియోగదారుల వివాదాల పరిహారం కమిషన్, న్యూఢిల్లీ 29/01/2024న తీర్పు చెప్తూ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ చట్టవిరుద్ధంగా న్యాయమైన ఫైర్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ లను అక్రమంగా తిరస్కరించిందని తీర్పు చెప్పింది.

# పరిశ్రమల్లో భద్రత లేకపోతే చర్యలు

**- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్.**

**ఏలూరు,మేజర్ న్యూస్ :**జిల్లాలో వున్న వివిధ పరిశ్రమల్లో అగ్నిమాపక మార్గదర్శకాలకు అనుగుణంగా భద్రతాచర్యలు తీసుకోకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ కమిటీ మీటింగ్ జరిగింది.పరిశ్రమల్లో ప్రమాదాల నివారణా చర్యల్లో భాగంగా అగ్నిమాపక మార్గదర్శకాలకు అనుగుణంగా భద్రతాచర్యలు తీసుకునేందుకు ఇప్పటికే నోటీస్‌లు జారీ చేసియున్నరని,మరొక మారు 15 రోజులు పనిదినాల గడువుతో అయా పరిశ్రమల యాజమాన్యాలకు నోటీసులు జారీచేయాలని జిల్లా ఫైర్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.అప్పటికీ ఆయా యాజమాన్యాలు స్పందించని పక్షంలో సెక్షన్-12 కింద కేసు నమోదుకు చర్యలు చేపట్టాలన్నారు.పరిశ్రమల్లో ప్రమాధాలు జరుగుకుండా భద్రతాచర్యలను మరింత పటిష్టం చేయాలన్నారు.ఈమేరకు జిల్లాస్థాయి కమిటీలో పరిశ్రమల శాఖ, కార్మికశాఖ,ఫ్యాక్టరీస్, కాలుష్యనియంత్రణా మండలి, అగ్నిమాపకశాఖ, పోలీసు, రవాణా, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఆయా పరిశ్రమల్లో తగిన రక్షణ, భద్రతాఎమర్జెన్సీని కల్పించేందుకు, ప్రమాధాల నివారణకు కల్పించాల్సిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొటోకాల్ చర్యలను ఖచ్చితంగా పాటించాలన్నారు.చిన్నపాటి నిర్లక్ష్యంకూడా పెద్దప్రమాదాలకు దారితీస్తుందని ఆయా కంపెనీల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.తరచుగా ముఖ్యంగా అర్ధరాత్రి,తెల్లవారుజాముల సమయాల్లో మాక్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్మికుల్లో ప్రజల్లో, పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ,ప్రమాదాల సమయంలో చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన కలిగించాలన్నారు.ప్రమాదాలు సంభవించే సమయాల్లో పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు, ప్రజలను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రత్యమ్నాయ మార్గాలను స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో తనిఖీచేసి అవసరమైన కార్యాచరణను నెలరోజుల్లో సమర్పించాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రమాదాల సమయంలో బాధితులను పరిసర ప్రాంతాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలను, డ్రైవర్లను అందుబాటులో ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు.

ఆర్ టిసి, 108 తదితర డ్రైవర్లకు అవసరమైన శిక్షణను అందించాలన్నారు.ముఖ్యంగా ఆర్ టిసి, ప్రైవేట్ ఎసి బస్సుల్లో ఆక్సిజన్ సిలిండర్లు అందుబాటులో ఉంచేలాగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె.ఖాజావలి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఆర్. త్రినాధరావు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు, ఉప రవాణా కమిషర్ శాంతి కుమారి,ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్.వెంకటకృష్ణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు, సిఐటియు కార్యదర్శి డిఎన్ విడి ప్రసాద్, ఎన్ డిఆర్ఎఫ్ జి. ఈశ్వరరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి, గెయిల్,హెచ్‌పిసిఎల్,జిఎస్,పిఎల్ సంస్థల ప్రతినిధులు,వివిధ పరిశ్రమలకు చెందిన ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేత

ద్వారకాతిరుమల మేజర్, న్యూస్: నేటి విద్యార్థులే రేపటి పౌరులు ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు బోధించే బోధనను క్రమశిక్షణతో పాటించాలని గ్రామ టిడిపి అధ్యక్షులు రేగుంటి రాంబాబు అన్నారు. మండలంలోని జి కొత్తపల్లి హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ నిపుణులు ద్వారా తయారుచేసిన మోడల్ పేపర్స్ ను రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ మోడల్ పేపర్లను క్షుణ్ణంగా చదివి రాబోయే పరీక్షలలో విజయం సాధించాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లీలా కుమార్, ఉపాధ్యాయులు యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** వాహనాలను అధిక వేగముగా నడిపి ప్రాణాలను పోగొట్టుకొనే పరిస్థితి తెచ్చుకోవద్దని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ వాహనదారులకు హితవుపలికారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి ఆధ్వర్యంలో మంగళవారం భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బస్సు డ్రైవర్లు, క్లీనర్లు విద్యార్థులతో "రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ కెవిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ మనం వాహనాలను ఎంత సక్రమముగా నడుపుతున్నప్పటికీ ఊహించని ప్రమాదాలు ఎన్నో పొంచి ఉంటాయని, చాల మెలకువతో వ్యవహరించినప్పుడు మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చున్నారు. కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు జి.ప్రసాద్, కెవిఎస్. ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు అజ్మీరా బద్దు, జి.స్వామి, రోడ్డు భద్రతా వైద్యురాలు జి. మౌనిక, ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### – డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి



**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ డిఆర్వో ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామి నేషన్స్ జిల్లాకమిటీ సభ్యులు విద్యాశాఖ, పోలీస్,విద్యుత్, వైద్యశాఖ, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో మంగళవారం డిఆర్ఓబి.శివ న్నారాయణరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలు3దశలుగా నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు.ఫిబ్రవరి 2వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, 3వ తేదీన ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జరుగుతాయని,ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలను ఇంటర్మీడియట్ విద్యార్థులు తప్పనిసరిగా వ్రాయాల్సి ఉంటుందన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలో 111 పరీక్షా కేంద్రాల్లో 17,806 మంది విద్యార్థులు హాజరుకానున్నారని అన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు (ఒకేషనల్), ఫిబ్రవరి 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు (జనరల్) నిర్వహించడం జరుగుతుందని, ఇవి రెండు పూటలా జరుగుతాయని అన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు , మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షా సమయం అని అన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలో 35 పరీక్ష కేంద్రాల్లో 3,106 మంది విద్యార్థులు హాజరవుతారని అన్నారు. మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు థియరీ పరీక్షలు మొదలవుతాయని, ఇవి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 50 పరీక్ష కేంద్రాలలో 35,949 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహణకు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, అన్ ఎయిడెడ్, ఉన్నత పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిరంతరం పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణ రోజుల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా బస్సుల సమయాలను పరీక్ష సమయములకు అనువుగా రీ షెడ్యూల్ చేసి బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీములను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇన్స్పెక్టర్, కన్వీనర్ ఆఫ్ ఇంటర్మీడియట్ డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ కె.చంద్రశేఖర్ బాబు, డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కె.వి సత్యనారాయణ, కమిటీసభ్యులు బి.శ్రీనివాసరావు, ఎం నరసింహమూర్తి, ఎ.రాజ్ కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ, ఆర్టీసీ పీ.వో గీతాదేవి, తదితర, అధికారులు పాల్గొన్నారు.

## స్టాఫ్ బాల్ పోటీలలో రాష్ట్ర జట్టు సభ్యునిగా పాల్గొన్న అజయ్




భీమడోలు,మేజర్‌న్యూస్ : చత్తీస్గడ్ రాష్ట్రంలో ఫిబ్రవరి నెల మొదటి వారంలో నిర్వహించే స్టాప్ బాల్ జాతీయస్థాయి పోటీలలో భీమడోలు మండలం గుండుగొలను హై స్కూల్‌కు చెందిన చెందిన 9వ తరగతి విద్యార్థి గంటా అజయ్ రాష్ట్ర జట్టు సభ్యునిగా పాల్గొననున్నారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గారపాటి కనకదుర్గ సునీత, పిడి. వి. వెంకటేశ్వరరావు తెలిపారు. ఇటీవల గుంటూరులో స్టాప్ బాల్ (అండర్ 14 విభాగం ) రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించారు. ఏలూరు జిల్లా సభ్యునిగా పోటీల్లో పాల్గొన్న గుండుగొలను హైస్కూల్ విద్యార్థి అజయ్ కనపరిచిన ప్రతిభ ఆధారంగా రాష్ట్ర జట్టు సభ్యునిగా నిర్వాహకులు ఎంపిక చేశారు. ఈ మేరకు రాష్ట్ర జట్టు ప్రతినిధిగా జాతీయ స్థాయి పోటీలలో అజయ్ పాల్గొన్న నున్నాడని వారు తెలిపారు. . మంగళవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించిన అజయ్ ను.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పాఠశాల పి.డి., వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారావుతోపాటు పలువురు గ్రామ ప్రముఖులు అజయ్ ను అభినందించారు.

## గ్రామ స్వరాజ్యం కోసం పోరాటం చేసిన గాంధీజీ

### వైసిపి స్టీరింగ్ కమిటీ మాజీ సభ్యురాలు తిరివీధుల శారద



**కైకలూరు, మేజర్ న్యూస్:** కైకలూరు మండలం, వేమవరపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి ఎక్స్ జిల్లా సీలింగ్ కమిటీ సభ్యురాలు, తీరి వీధుల శారద ఈరోజు వేమవరప్పాడు గ్రామంలో పర్యటించారు. ముందుగా జాతిపితమహాత్మా గాంధీ76వ. వర్ధంతి సందర్భంగా ఆయనకి నివాళులర్పించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.మనసున్న ఏకైక వ్యక్తి భారత దేశంలోనే డైనమిక్ సీఎం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మన కోసం ఆయన అధికారంలోకి రాగానే గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి ఎక్కడో రాజధానిలో ఉండే పరిపాలన విధానాన్ని గ్రామస్థాయిలోనే సచివాలయంలో మనకు అందుబాటులోకి వచ్చారు.పల్లెటూర్ల నుంచి కూడా అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి, అందుబాటులోకి తీసుకువచ్చి మనందరి హృదయంలో నిలిచిపోయిన మహెూన్నతుడని గుర్తు చేశారు. గ్రామంలో శారద ఫౌండేషన్ తరపున మహిళలకు చీరలు పంపిణీ చేశారు .

## విద్యార్థి దశ నుండే పొదుపు అలవర్చుకోవాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్:**ముఖ్యవక్తగా విచ్చేసిన యన్.ఐ.యస్.మం. సంస్థ ప్రతినిధి చిలుకూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిదశ నుండే మన తల్లిదండ్రులు ఖర్చులకోసం ఇచ్చి సొమ్మును పూర్తిగా ఖర్చుచేయకుండా దానిలో కొంత సొమ్మును పొదుప చేసినయడల కొంత కాలం తర్వాత ఆ పొదుపు చేసిన సొమ్మును పెట్టుబడుల రూపంలో మార్చుకోవచ్చుని, అలాగే నూతనంగా ఉద్యోగంలో చేరిన కొద్ది సంవత్సరాలపాటు కొంత మొత్తంను పొదుపు చేయడం ద్వారా పదవీవిరమణ అయ్యేనాటికి ఎలా సంపదను సృష్టించవచ్చునో సోదాహరణంగా వివరించారు. ఖచ్చితం భద్రత, ద్రవ్యత రిటన్స్‌అనే ఈ3అంశాలను పరిశీలించి పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.జి. కళాశాల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎ.రామరాజు, పి.జి.డైరక్టర్ డాక్టర్ వి.ఆర్.యస్. బాబు యలమర్తి, యం.బి.ఎ.డైరెక్టర్‌డాక్టర్‌రంగు శ్రీనివాసరావు, సి.ఐ.ఐ.ఇ కోఆర్డినేటర్ డాక్టర్ తేర రాజేష్,డాక్టర్ వై. సౌజన్య, అధ్యాపకులు పాలి సుబ్బారావు,యం.ఉపేంద్ర, వి.శ్రీనివాసరావు, పి.అపర్ణ, జి.వి.యస్.రవీంద్రబాబు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం...





భీమడోలు, మేజర్ న్యూస్ : వాహనాలను అధిక వేగముగా నడిపి ప్రాణాలను పోగొట్టుకొనే పరిస్థితి తెచ్చుకోవద్దని మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కెవిఎస్.ప్రసాద్ వాహనదారులకు హితవుపలికారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి ఆధ్వర్యంలో మంగళవారం భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బస్సు డ్రైవర్లు, క్లీనర్లు మరియు విద్యార్థులతో "రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ కెవిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ మనం వాహనాలను ఎంత సక్రమముగా నడుపుతున్నప్పటికీ ఊహించని ప్రమాదాలు ఎన్నో పొంచి ఉంటాయని, చాల మెలకువతో వ్యవహరించినప్పుడు మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చున్నారు. కార్యక్రమములో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు జి.ప్రసాద్, కెవిఎస్. ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు అజ్మీరా బద్దు, జి.స్వామి, రోడ్డు భద్రతా వైద్యురాలు జి. మౌనిక, ప్రిన్సిపల్ యలమర్తి రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సాయి రమేష్‌ను సత్కరిస్తున్న పశు వైద్యులు సిబ్బంది



**భీమడోలు, మేజర్ న్యూస్ :** మూగజీవాలకు సేవ చేయటం ఉద్యోగ ధర్మంగా భావిం%వ%చి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో కొనసాగిస్తున్న పశుసంవర్ధక శాఖ భీమడోలు సహాయ సంచాలకులు డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ సేవలు పలువురికి ఆదర్శప్రాయమని పశు వైద్యులు పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పశువైద్యులుగా అవార్డు పొందిన భీమడోలు సహాయ సంచాలకులను భీమడోలు సబ్ డివిజన్ పరిధిలోని పశు వైద్యులు, సిబ్బంది మంగళవారం స్థానిక పశువైద్యశాలలో సత్కరించారు. కేకును కోసారు. మిఠాయిలు పంచారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ, తనకు ఇంతటి గుర్తింపు రావడానికి సబ్ డివిజన్ పరిధిలోని ఇతర పశు వైద్యులు, సిబ్బంది అందించిన సహాయ ,సహకారాలు కారణంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ హరికృష్ణ ,డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ ఇంద్రజ, డాక్టర్ చలపతిరావు తోపాటు సిబ్బంది షరీఫ్ పాల్గొన్నారు.

# నల్ల బెలూన్లతో న్యాయవాదులు ప్రదర్శన



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ నరసాపురం లో న్యాయవాదులు మంగళవారం పట్టణంలో నల్ల బెలూన్లతో నిరసన ప్రదర్శన చేసారు.తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులు పోలిశెట్టి శ్రీ రఘురామారావు, పోలిశెట్టి సూరిబాబు, ఆర్.జి.కుమార్, నారిన శ్రీనివాసరావు, బి.ప్రగతి, దేవ రంజిత్ కుమార్, ఓసూరి జ్యోతి మాంగళ్య, కొత్తపల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ హక్కు చట్టం పూర్తిగా నల్ల చట్టం అని విమర్శిం చారు.ఈ చట్టం భూ వివాదాలు తగ్గడం కాకుండా మరిన్ని తగాదాలు పెరుగుతాయన్నారు.ఈ చట్టం రాజ్యాంగ విరుద్దమైన చట్టమని వారు తెలిపారు.గతంలో ప్రాథమిక హక్కుగా ఉన్న ఆస్తి హక్కును 44వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ హక్కు గా ఆర్టికల్ 300 ఎ లో పొందుపరిచారని వారు తెలిపారు.వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు తమ జీవనోపాధికి ప్రత్యక్షంగా, పరోక్షంగా భూమిపై ఆధారపడి ఉన్నారన్నారు.దీనికి అనుగుణంగా ప్రజలు తమ భూ యాజమాన్య హక్కులను ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాల ద్వారా ప్రజలు తమ ఆస్థి హక్కులను కాపాడుకుంటున్నారని వారు తెలిపారు. ఇప్పటికే రెవిన్యూ అధికారులు రాజకీయ ప్రలోభాలకు, ఆర్థిక ప్రలోభా లకు లొంగిపోయి ,రెవిన్యూ రికార్డులలో భూమి వివరాల నమోదు విషయంలో అవకతవకలకు పాల్పడుతున్న ఉదాహరణలు చాలా ఉన్నా యని వారు పేర్కొన్నారు.ఈ చట్టం ద్వారా రాజకీయ ప్రలోభాలు పెరిగి సామాన్య ప్రజల స్థిరాస్తులుకు సంబంధించిన హక్కులు దెబ్బ తినే విధంగా ఈ చట్ట నిబంధనలు ఉన్నాయన్నారు. ప్రజల రాజ్యాంగ ,చట్టబద్దమైన హక్కులను కాపాడేందుకు ఈ కొత్త చట్టాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులుపూరెళ్ల శ్రీనివాస్,ఇ.జె.దాసు, దొంగ నరసింహరాజు, మేడిది శ్రీమంత్, సోదదాసి శ్రీధర్, ఆకుల సుబ్రహ్మణ్యం, వై.నాయుడు, నక్కా కుమార్ రత్నం, మేడపాటి గంగాధర రెడ్డి, పుప్పాల వెంకట కృష్ణారావు, దొంగ సుభాష్ బాబు, కంభాల స్వర్ణ, కురెళ్ళ సోమశేఖర్, కామన బాల సత్యనారాయణ, కురెళ్ళ అన్నపూర్ణ, టి.కరుణానిధి, నిడు మోలు ఆనంద చక్రవర్తి, డి.ఛాముండేశ్వరి, కె.ఏసుబాబు, జె.సైమన్ విజయ్ కుమార్, ఉల్లంపర్తి సత్యనారాయణ, వనమాల శ్రీనివాసరావు, చేగొండి బాలాజీ, నక్కా ఆనంద్ బాబు, చెన్నూరి వెంకటేశ్వరరావు, బసవా నమశివాయ, కొల్లాబత్తుల శేఖర్, గోడి సత్యనారాయణ, నెక్కంటి క్రాంతి కుమార్, కొమ్ముల నారాయణ మూర్తి, గోరింకల వినోద్, గుంపుల సాగర్, కొప్పినీడి చిట్టి పద్మజ, రంపా పుల్లాజీ, గొల్లమందల సత్యనారాయణ, డి.వి.వి.జనార్ధన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద చట్టాన్ని నిరసిస్తూ నల్లబెలూన్లను న్యాయవాదులు ఎగుర వేసారు.

# చదివే ఆయుధం : ఎమ్మెల్యే బాలరాజు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** పేద విద్యార్థులకు చదివే ఆయుధమని చదువుకుంటే ఉన్నత స్థాయికి ఎదుగుతామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు స్పష్టం చేశారు. మండలంలోని తెల్లంవారి గూడెం గ్రామంలో సీసీ రోడ్లను దొర మామిడి గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మించిన బస్ షెల్టర్ ని బాలరాజు మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ చదువుతోనే ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు చదువు ఒక వరమని ఆయన పేర్కొన్నారు. పేదల కుటుంబాలు వెలుగులు నిలవాలంటే చదువు ఒక్కటే మార్గమని ఆయన సూచించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలోని మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలోని రూ. 50 కోట్లతో 170 వాటర్ ట్యాంకులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో ఇన్ని వాటర్ ట్యాంకులు మంజూరు చేయలేదని పోలవరం నియోజకవర్గానికే ఎక్కువ మంచినీటి ట్యాంకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఎక్కడ మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం శాంతి జడ్పిటిసి రామ తులసి మండల పరిషత్ ఉపాధ్యక్షులు కుక్కల వరలక్ష్మి గుగ్గులోతు మోహనరావు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మురళీకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిటిఏ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




**ఏలూరు విద్యా విభాగం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కార సాధనకై రాష్ట్ర బిటిఏ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు రెండవ దశలో భాగంగా మంగళవారం సాయంత్రం ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం జిల్లా కలక్టరేట్ అండ్ మెజిస్ట్రేట్, ఏలూరు జిల్లా అధ్యక్షులు చెడే ధర్మలింగం అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీచర్ల సమస్యలపై ప్రభుత్వ నాన్చుడు ధోరణి వలన అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఉద్యోగుల సొమ్ము ఏమి చేసిందో చెప్పాలని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా జిల్లా బిటిఏ నిర్వహించే నిరసన కార్యక్రమానికి జిల్లాలోని ఉపాధ్యాయులు బి టి ఏ కార్యకర్తలు శ్రేయోభిలాషులు హాజరై సమస్యల సాధనకై ప్రాతినిధ్యం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బొల్లిపో మనోజ్ కుమార్ మాట్లాడుతూ జగనమోహన్ రెడ్డి ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలు సాధించే వరకూ పోరాడేతీరుతామని హెచ్చరించారు.బి టి ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోసిపో సాల్మన్ మాట్లాడుతూ ఉద్యోగుల సొమ్ము 8వేల కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం అన్యాయం చేయడంతో పాటు ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడం ప్రభుత్వ తీవ్ర వైఫల్యం అన్నారు.బి టి ఏ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూపతి రామారావు మాట్లాడుతూ టీచర్ల సర్వీస్ సంబంధిత సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. డీఎస్సీ 2003 టీచర్లకు సుప్రీం కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పాత పెన్షన్ వర్తింప జేయాలన్నారు.

ప్రతి హై స్కూల్ లో డా. బిఆర్ అంబేడ్కర్, సావిత్రి బాయి పూలే విగ్రహాలు ప్రతిష్టించాలని కోరారు. బి టి ఏ ప్రధాన కార్యదర్శి గుడిమెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టీచర్ల న్యాయమైన డిమాండ్లను తీర్చని పక్షంలో పెద్ద ఎత్తున విజయవాడ ధర్నా చౌక్ లో రాష్ట్ర స్థాయి ధర్నా ఫిబ్రవరి 5న పెద్ద ఎత్తున మా ఉపాధ్యాయులు చేరుకొని ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా సిద్ధమవుతున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు కార్యకర్తలు హాజరై డిమాండ్లను వివరిస్తూ, పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాజు భల్లం,జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ జీవి. గిరిబాబు, ధనకాంత, కృపాకరన్, కలపర్తి శ్రీనివాసు, జేసుదాసు, కస్సే శ్రీను, పోలిమెట్ల శ్రీనివాస్, రఘు, జె. సౌందర్యం, సునీత, జి.రామదాసు, ఎన్.ప్రవీణ్ కుమార్, ఈ.శ్రీనివాస్, డి.శ్రీనివాస్, జె బి వరలక్ష్మి, ఏ.సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీకి నివాళులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :**జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఆయన చేసిన మార్గంలో యువత ముందుకు సాగాలని దేశ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌడ రంగబాబు,దండు బోయిన చంద్రశేఖర్,కోసూరి చంద్రకాంతమ్మ,ఏలూరు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నల్లగట్ల అనిల్,పచ్చిమళ్ళ రాజేష్,కె.ఎస్ ఎన్ మూర్తి, డి.శివ సుబ్బారావు సిటీ కాంగ్రెస్ నాయకులు తేడా సత్యనారాయణ,ఎస్ బాబు ప్రసాద్,ఎం.రవీంద్రనాథ్ పాల్గొనడం జరిగింది.

## మహిళలకు సంక్రాంతి చీరలు కానుక



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు పట్టణంలో 31 వార్డులో సంక్రాంతి సందర్భంగా ప్రతి కుటుంబంలో గల వివాహిత, యువతులకు ప్రతి ఒక్కరికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు మాజీ కౌన్సిలర్ల చేతుల మీదుగా చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, ఓటర్ లిస్ట్ ఆధారంగా ఈ పంపిణీ కార్యక్రమం జరుగుతుంది, ఎన్నికల సమయంలో అయితే బహుమతులు ఇవ్వకూడదని ఎన్నికల ఆంక్షలు భిన్నంగా ఈ కార్యక్రమం ముందస్తుగా చేపట్టారు,

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల నెరవేరింది



పాలకొల్లు,మేజర్‌న్యూస్: పాలకొల్లు వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ కమిటీ చైర్మన్ పదవి ఎస్టి మహిళకు రిజర్వేషన్ కావడంతో, గతంలో చైర్మన్గా పనిచేసిన సాలా నరసయ్య భార్య దేవికి దక్కింది, ఈ సందర్భంగా చైర్మన్ దేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ ఫలాలను నేడు బడుగు బలహీన వర్గాలు ఉన్నత పదవులలో అవకాశం లభించడం డాక్టర్ అంబేద్కర్కి రుణపడి ఉంటామని అన్నారు, అధికారకంగా వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ కమిషనర్ దగ్గర నుండి నియామకఆదేశాలు రావడంతో కార్యదర్శి రామకృష్ణ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులచే అధికారికంగా మంగళవారం సంతకాలు చేయించారు, వీరిని పలువురు వైసీపీ నాయకులు అభినందించారు

## పులి సంచారం నిర్ధారించడమైనది



**పెదవేగి మేజర్ న్యూస్:** ద్వారాకాతిరుమల మండలము కొత్తగూడెం రామశింగవరం గ్రామ పరిసరాలలో పులి పాద ముద్రికలు గుర్తించడమైనది. నల్లజర్ల రిజర్వు ఫారెస్టున నందు పులి సంచారాము అవుతున్నట్లు పులి పాద ముద్రికల వలన సమాచారము తెలిసినది. పులి తిరుగు ప్రయాణములో ఉన్నట్లుగా పాదముద్రికల ద్వారా గుర్తించియున్నారు. అటవీశాఖ వారు సదరు పులి సంచరించే ప్రాంతానికి అనివైపుల చుట్టూ 10 కి.మీ. దూరమిలో ఉన్న సుమారు 50 గ్రామాల ప్రజలను అప్రమత్తముచేయుటకు మైకు ద్వారా ప్రచారము చేయడమైనది. ఎన్.టి.సి.ఎ. న్యూడిల్లి వారి సూచనలతో కెమారాలు మరియు నిరంతరము పులి కదలికలను తెలుసుకొనుటకు టీములు ద్వారా పెట్రోలింగ్ చేయుచున్నారు. మరియు మైకు ద్వారా సదరు పైన తెలిపిన చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలకు తగు జాగ్రత్తలు, సూచనలుచేస్తూ అప్రమత్తముగా ఉండవలసినదిగా అటవీశాఖ ద్వారా తెలియజేశారు..

# లింగ నిర్ధారణ నియంత్రణ చట్టం పై అవగాహన సదస్సు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సేవాధికార సంస్థ భవనం జిల్లాలోని రేడియాలజిస్టులకు,ల్యాబ్ టెక్నీషియన్ లకు, పిసి,పిఎన్ డిటియాక్ట్ (ముందస్తు లింగ నిర్ధారణ నియంత్రణ,దుర్వినియోగం నివారణ చట్టం) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత డాక్టర్ల అనుమతితోనే పరీక్షలు నిర్వహించాలని పరీక్ష వివరాలను బయటకు వెలువరించరాదని, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వైద్య పరీక్షా కేంద్రాల పైన, హాస్పటల్ పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫారం కమిషన్ మెంబర్ కె.ఎస్ నాగలక్ష్మి,డిప్యూటీ డెమో నాగరత్నం, ప్యానల్ లాయర్ జీవి భాస్కర్ జిల్లాలోని రేడియాలజిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ 76వ వర్ధంతి



**ద్వారకా తిరుమల, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం గ్రామ పంచాయతీ ఆఫీస్ వద్ద అలాగే డంపింగ్ యార్డ్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహాలకు గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత సతీష్ పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో ఈ దేశానికి స్వతంత్రం తెచ్చిన వ్యక్తి గాంధీ అన్నారు. గాంధీ చూపిన మార్గం మన అందరికీ ఆదర్శమని ఆమె పేర్కొన్నారు

# పిఎంఇజిపి లబ్దిదారుల దరఖాస్తుల్లో లోటుపాట్లు లేకుండా చూడాలి



**– 8 వివిధ పరిశ్రమలకు రూ.55.40 లక్షల రాయితీ మంజూరు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** పిఎంఇజిపి లబ్దిదారులు ఆయా పరిశ్రమల ఏర్పాటుకు చేసుకునే సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్టు,దరఖాస్తుల్లో లోటుపాట్లు లేకుండా అవగాహన పరచాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ హాలులో మంగళవారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని,అందుకు తగిన విధంగా అధికారులు,బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఇజిపి కింద పరిశ్రమల ఏర్పాటుకు డిఐసి, కెవిఐసి, కెవిఐవి ద్వారా బ్యాంకులకు సమర్పించే ధరఖాస్తుల్లో మార్గదర్శకాలకు అనుగుణంగా సరైన రీతిలో చేసిన ధరఖాస్తులు, సరైన విధానంలో సమర్పించ్చని ధరఖాస్తులను, ఫీజిబిలిటి నివేదిక లల్లో కొన్నింటిని తన దృష్టికి తీసుకువస్తే వాటిలో కొన్నింటిని ఎంపికచేస్తా మని వాటిని ఎంఎస్ఎంఇ శిక్షణా అవగాహన కార్యక్రమంలో లబ్దిదారులకు చూపించి వాటిలో వున్న వ్యత్సాలను చూపి వారికి అవగాహన పరచాలని పరిశ్రమల అధికారులను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. లబ్దిదారులకు సంబందించిన 511 దరఖాస్తులను రుణాలు అందించేందుకు బ్యాంకర్లకు పంపించగా, వాటిలో 210 దరఖాస్తులను వివిధ కారణాలతో బ్యాంకర్లు తిరస్కరించడం, మరో 189 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంపై కలెక్టర్ స్పందిస్తూ దరఖాస్తులో ఏమైనా లోటుపాట్లు ఉంటె వాటిని సరిదిద్దుకునేలా దరఖాస్తుదారులకు అవగాహన చేయాలన్నారు .పారిశ్రామిక అభివృద్ధి పాలసీ కింద జిల్లాలోని 8 మంది ఎం ఎస్ ఎం ఈ, వై.ఎస్.ఆర్. బడుగు వికాసం యూనిట్లకు 55.40 లక్షల రూపాయల వివిధ ప్రోత్సాహకాలను మంజూరు చేస్తూ సమావేశం తీర్మానించింది. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు, ఎపిఐఐసి జెడ్ఎం బాబ్జి,డిపిఓ టి.శ్రీనివాస్ విశ్వనాథ్,ఉప రవాణా కమిషర్ శాంతి కుమారి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్.వెంకటకృష్ణ,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ప్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు, పరిశ్రమల అసోషియేషన్ ప్రతినిధి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుడిని పొట్టన పెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం

**టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంగ్రాజు శ్రీనివాసరావు**



**కైకలూరు, మేజర్‌న్యూస్ :** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం బంగారు పెంట తండా సమీపంలో మత్స్యకారుడిని వైసిపి ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంగ్రాజు శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో పోలీసు వ్యవస్థ తొత్తుగా మారిందని విమర్శించారు. తెదేపా జనసేన సానుభూతిపరులను వైసీపీలోకి చేర్పించే పనిలో పోలీసులు వారి ప్రాణాలను తీస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పిన్నెల రామకృష్ణారెడ్డి డైరెక్షన్లో వెల్దుర్తి పోలీసులు వేధింపుల వల్లే దుర్గారావుబలవన్మరనం చెందాడని, ఆయన కుటుంబానికి న్యాయం చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగేడి వీరబ్రహ్మం, మత్స్యకార నాయకులు తిరుమని పాండురంగారావు, మోకా వెంకటరమణ, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, నాగేడి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** చింతలపూడి ఎత్తిపోతల పథకం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక అన్నే భవనంలో జరిగిన రైతుసంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో 4లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయకుండా నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అన్నారు. నాబార్డ్ నుండి నిధులను తీసుకొచ్చి పూర్తి చేస్తామని మాటలు చెప్పి ఆచరణలో అటకెక్కించిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పంపు హౌస్ పూర్తి అయ్యి తుప్పు పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించి ప్రాజెక్టును పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో రైతుల మరలా ఉద్యమానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా,జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి





**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన టి.నరసాపురం హైవే పై మంగళవారం జరిగింది .వివరాలు ఇలా ఉన్నాయి .టి నరసాపురంలో నూతనంగా నిర్మితమవు తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పై మట్టిని తరలిస్తున్న టిప్పర్ కూలిపని నిమిత్తం వెళుతున్న టి.నరసాపురం గ్రామానికి చెందిన పెసనగంటి మరియన్న(58)ను డీకొనడంతో అక్కడికక్కడేమృతి చెందాడు .మృతుని భార్య బుజ్జి,కుమారుడు మంగరాజులు తమకు న్యాయం జరిగేవరకు మృతదేహాన్ని తరలించడానికివీలులేదని కొంతసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం పోలవరం నియోజ కవర్గం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ లంకా జయబాబు ఆధ్వర్యంలో టి నరసాపురం ప్రధాన సెంటర్లో రహదారిని నిర్బంధించి ధర్నా చేసారు. సంఘటనా స్థలాన్ని జీలుగుమిల్లి సి ఐ క్రాంతికుమార్ సందర్శించి టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లిపాం జోసెఫ్‌తంబీ,నాగేంద్రబాబు, బర్రె సత్యనారాయణ, నందిపాం రవి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి వాలీబాల్ విభాగంలో అంబర్ పేట జట్టుకు ప్రథమ స్థానం



**భీమడోలు , మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆంధ్ర ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి పోటీలలో భీమడోలు మండలం పలు పతకాలను , నగదు ప్రోత్సాహకాలను సాధించిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి చాగంటి పద్మావతి దేవి తెలిపారు. నియోజకవర్గస్థాయి పోటీలను నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాలలో మంగళవారం వరకు నిర్వహించారు. దీనిలో భాగంగా వాలీబాల్ పోటీలలో భీమడోలు మండలానికి చెందిన అంబరు పేట జట్టు ప్రథమ స్థానం దక్కించుకుని 20000 రూపాయలు నగదు పురస్కారాన్ని సాధించిందన్నారు. కబడ్డీ పోటీల్లో పూళ్ళ జట్టు రెండవ స్థానాన్ని సాధించిందని, పదివేల రూపాయల నగదు పురస్కారాన్ని దక్కించుకుందన్నారు. బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో పూళ్ళ జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకుని పదివేల రూపాయలు నగదు పురస్కారాన్ని సాధించిందన్నారు. విభాగంలో ఇక మహిళల విభాగంలో ఖో ఖో లో పూళ్ళ జట్టు తృతీయ స్థానం దక్కించుకొని 5000 రూపాయల నగదు పురస్కారాన్ని దక్కించకుందన్నారు. బాల్ బ్యాట్మెంటన్ లో పూళ్ళ మహిళల జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకొని పదివేల రూపాయలు నగదు పురస్కారాన్ని సాధించిందన్నారు .క్రికెట్ పోటీలలో భీమడోలు జట్టు తృతీయ స్థానాన్ని సాధించి 5000 రూపాయల నగదు పురస్కారాన్ని దక్కించుకుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## భారతరత్న కర్పూరి ఠాకూర్‌కి ఘన నివాళులు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బోఫ్) ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి భారతరత్న కర్పూరి ఠాకూర్ శత జయంతిని పురస్కరించుకొని బహుజన నాయకుల ఐక్యతా సమావేశాన్ని నిర్వహించడమైనది. సభాధ్యక్షులుగా వ్యవహరించిన బోఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం ఉద్యమించిన కర్పూరీ ఠాకూర్ గురించి సమాజానికి తెలియజేయ వలసిన బాధ్యత బహుజనలకు ఉందని తెలిపారు. బహుజన నాయకులు మేతర అజయ్ బాబు మాట్లాడుతూ ఎదిగిన బహుజనులు ఠాకూర్నీ స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ద్రోణాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజన నాయకుడు ఠాకూర్ క్షవుర శాల నుంచి సీఎం పీఠానికి ఎదిగారని కొనియాడారు . బోఫ్ కార్మిక విభాగపు జాతీయ అధ్యక్షులు దేవరపల్లి రత్నబాబు మాట్లాడుతూ గత బహుజన నాయకులు చరిత్రలను నేటి బహుజన నాయకుల చే ప్రచారం చేయాలని ఉద్ఘాటించారు. ఎస్టి సంఘం నాయకులు రమేష్ నాయక్, బహుజన భారత చారిటీ సర్వీస్స్ ట్రేజరర్ పెరియర్ అంబేద్కర్ పూలే, ఆర్టీసీ నాయకులు గోరింక అనిల్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అలుగుల సాయిరాజు ,కోడూరు సత్యనారాయణ ,పీకే రాజా, పీవీవి కుమార్ , ధోనే రవికుమార్ ,త్రినాథ్ నాయక్, మానుపాటి వసంత కుమార్, సుశాంత్, కిలపర్తి రమేష్, బాలరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో. గాంధీ బొమ్మల సెంటర్ నందు ఘనంగా నివాళి అర్పించాం... బోనం వెంకట్రావు, కోలుకులూరి అర్జున రావు, షేక్ మదిని బాషా, వై. నామగిరి, గోడి మోహన్ , రూంకాని శ్రీనివాస్ రావు, బొక్కారమాకాంత్, కె. భాస్కరరావు, వై. మోహనరావు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి - జనసేన కూటమి విజయం ఖాయం

**– టిడిపి ఇన్చార్జి బడేటి చంటి**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో టిడిపి – జనసేన పార్టీ కూటమి విజయం ఖాయమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నిర్వహిస్తున్న రా కదలిరా బహిరంగ సభలు విజయవంతం కావడంతో వైసిపి శ్రేణుల్లో భయం మొదలైందన్నారు. ఏలూరు 28వ డివిజన్, భాగ్యనగర్ కాలనీ నందు ప్రజా సంకల్ప యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్ళిన ఆయన గడిచిన నాలుగున్నరేళ్ళలో వైసిపి ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఇదే సమయంలో టిడిపి అధినేత చంద్రబాబు మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో జనాగ్రహం తప్పదని హెచ్చరించారు. సీఎం జగన్ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. వైసిపిని ఓడిద్దామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. వైసిపి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ధైర్యంగా వాటిని ఎదుర్కొని రానున్న ఎన్నికల్లో టిడిపి – జనసేన కూటమి విజయానికి ప్రతిఒక్కరూ అంకితభావంతో కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోక్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు ,డివిజన్ ఇంచార్జ్ తంగిరాల అరుణ సురేష్,కలవలపూడి చంద్రశేఖర్,వీరభత్తుల రామారావు,మచ్చ ఉమా,షేక్ సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చాంబర్స్ కళాశాలలో జాతిపిత గాంధీ వర్ధంతి సభ




**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక బి.ఆర్ అండ్ జీకేఆర్ చాంబర్స్ డిగ్రీ పీజీ కళాశాలలో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కలిదిండి రామరాజు చేతుల మీదగా గాంధీ చిత్రపటానికి పూలమాల ఆవిష్కృతం చేశారు. కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు మాట్లాడుతూ గాంధీ శాంతి, అహింస ఆయుధాలుగా మలుచుకుని మన దేశానికి స్వతంత్రం తీసుకువచ్చారని, గాంధీజయంతిని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రకటించడం ఆనందదాయకమని, గాంధీ అత్యంత నిరాడంబరత్వం కలిగిన వ్యక్తి అని ఈయన అడుగుజాడల్లోనే దక్షిణాఫ్రికా గాంధీగా పేరు తెచ్చుకున్న నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాకు స్వతంత్రాన్ని సిద్ధింప చేశారని, భారత ప్రభుత్వం గాంధీ సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ శాంతి బహుమతిని గాంధీ పేరున స్థాపించుట అత్యంత అభినందనీయమని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కలిదిండి రామరాజు , మాట్లాడుతూ గాంధీజీ తత్వాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఆవాసనం చేసుకునవలనని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలు ఆచరణలో పెట్టడం నేటి విద్యార్థులు లక్ష్యమవ్వాలని, మానవీయ విలువలకు నిదర్శనం అని వ్యవస్థ కూడా గాంధీజీ సిద్ధాంతాలను ఆచరణలో పెడుతున్నాయని, గాంధీ కోరుకున్న ప్రపంచ శాంతికి అన్ని దేశాలు కృషి చేస్తున్నాయని గాంధీ నాయకత్వ లక్షణాలను యువత అందిపుచ్చుకుని అమలులో పెట్టాలని పిలుపునిచ్చారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులు గాంధీజీ పై ఉపన్యాసాలు గీతాలంపన చేసినారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు టి రాధా మాధవి, వి శామ్యూల్, కె రాంబాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరసన దీక్ష చేపట్టిన సర్పంచ్‌లు



**ఏలూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఏలూరులో స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న సర్పంచులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల 16 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని దొంగలించబడ్డ మా సర్పంచుల నిధులు అక్షరాల 8660 కోట్ల గురించి సిబిఐ చేత దర్యాప్తు జరిపించి తిరిగి ఇప్పించాలని తెలిపారు. అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం దొంగలించిన 14 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచుల ఖాతాలో జమ చేయాలని వాలంటీర్లను సచివాలయ సిబ్బందిని గ్రామపంచాయతీలో విలీనం చేయాలి అంటూ గ్రామాల అభివృద్ధికై సర్పంచులు అందరూ ఏకమై మా డిమాండ్లు పరిష్కరించే అంతవరకు పోరాడుతూనే ఉంటామని పేర్కొన్నారు. అవసరమైతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 14, 15వ ఆర్థిక సంఘం నిధులు 8660 కోట్లు సర్పంచుల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్స్ అండ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు కొవ్వూరు మండలం చెడిపి గ్రామ సర్పంచ్ లక్ష్మణరావు, పెద్దవేగి మండలం పెద్ద కడిమి బలరాం చౌదరి ,దెందులూరు మండలం సర్పంచ్ టీ. ఏసమ్మ, మేట విప్పర్ గూడెం సర్పంచ్ వి.సుబ్బలక్ష్మి ,తల్లాపురం సర్పంచ్ పి. నరసింహారావు, చేబ్రోలు సర్పంచ్ ఆర్. రాజు, నారాయణపురం సర్పంచ్ డి.శ్రీను, ఉంగుటూరు సర్పంచ్ బి. మధుబాబు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సర్పంచులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# భీమడోలు గ్రామపంచాయతీలో కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమం



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు గ్రామపంచాయతీని ఇప్పటికే పోలియో రహిత ,మశూచి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దామని, దీనిని కుష్టు వ్యాధి రహిత గ్రామంగా. తీర్చిదిద్దేందుకు సహకరించాలని గ్రామ సర్పంచ్ పి సునీత మాన్సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్.ఠాగూర్ కోరారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం గ్రామసభను నిర్వహించారు. దీనిలో భాగంగా స్పర్శ కార్యక్రమం పేర కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ కె లక్ష్మి, స్వచ్ఛంద సంస్థ చైతన్య యువజన సంఘం అధ్యక్షులు. డాక్టర్ పి మాన్సింగ్ గ్రామస్తులు ,ఉద్యోగులు ,సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ, కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. దీనిలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తారని, ప్రాథమిక దశలోనే కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తింపు చేయటం వంటి కార్యక్రమాలు చేపడతారన్నారు దీనివల్ల కుష్టు వ్యాధి సోకినవారు ఏ విధమైన అంగవైకల్యం లేకుండా పూర్తిస్థాయి ఆరోగ్య వంతులుగా మారేందుకు ఆరోగ్యశాఖ సేవలందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ కె. శ్రీ లక్ష్మి మాట్లాడుతూ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో ఇప్పటివరకు 21 మంది కుష్టు వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నారని తెలిపారు నూతనంగా ఏ విధమైన కేసులు నమోదు కాలేదన్నారు .అయినప్పటికీ ముందస్తు చర్యల్లో భాగంగా సర్వే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీనికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు,మంచినీటి పైప్ లైన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే డిఎన్ఆర్



**కైకలూరు, మేజర్ న్యూస్:** శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో 30 లక్షల నిధులతో (జిల్లా పరిషత్ -10 లక్షలు, మండల ప్రజా పరిషత్ -10 లక్షలు, ఏంపి లాడ్స్ -10లక్షలు) మంజూరై నిర్మాణం చేబడుతున్న సీసీ రోడ్ల పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. త్వరితిగతిన నిర్మాణం పూర్తి చేసిన రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు..అలాగే నరసయ్య పాలెం గ్రామంలో 52 లక్షలు జల్ జీవన్ నిధులతో మంజూరైన నిర్మాణం చేపట్టబోతున్న మంచినీటి పైప్ లైన్లు పనులు లాంచనంగా ప్రారంభించారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన మంచినీటిని అందించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తూ సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ ని మీరందరూ ఆశీర్వదించాలని తెలిపారు. అలాగే ప్రతి ఇంటికి పైపులైను కలెక్షన్లను ఉచితంగా అందిస్తామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, సర్పంచులు తలారి మణిజాన్, కొవ్వూరి రాధాకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల విద్యార్థులకు ట్యాబులు, విజయకేతనం పుస్తకాలు పంపిణీ



**పెదపాడు,మేజర్ న్యూస్:** పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు, పదవ తరగతి విద్యార్థులకు విజయకేతనం పాఠ్య పుస్తకాలను జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ, ఎంపీపీ బత్తుల రత్నకుమారి అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కింది స్థాయి నుంచే సాంకేతికతపై పట్టు సాధించేలా ముందుచూపుతో ట్యాబ్‌లను అందిస్తూ విద్యార్థుల దీర్ఘకాల ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందనీ, ఇప్పటికే గత ఏడాది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎంతో విలువైన బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందించిన జగన్ సర్కారు ఈ ఏడాది కూడా ట్యాబ్‌లను అందించి వారి అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటోందనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ దాసరి మేరీ ఝాన్సిరాణి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, వట్లూరు సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి,మండల విద్యశాఖ అధికారులు ఎస్ నరసింహమూర్తి, డివి రమణ తదితరులు పాల్గొన్నారు.